పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కృష్ణయ్య

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 5: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య తెలిపారు. జాతీయ పోషణ మాసం సందర్భంగా గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పోషకాహారం వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పోషణ లోపాలు ఉన్న పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో అక్బర్, ఎంపీడీవో హిమబిందు, మెడికల్ ఆఫీసర్, పిల్లల తల్లులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 5 : పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా ఆయన హాజరై 96 కల్యాణలక్ష్మి, 8 షాదీముబారక్ మొత్తం 104 మందికి రూ.1,03,62,948 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇండ్లు లేని పేదలకు 3వేల 500 ఇండ్లు ఇవ్వనున్నామన్నారు. స్థలం ఉన్న ఎస్సీ, ఎస్టీలకు రూ. 6లక్షలు, ఇతరులకు రూ.5లక్షలు ప్రభుత్వం ఇవ్వనుందని తెలిపారు. ఈ నెల 17 నుంచి గ్రామాల్లో తిరిగి రేషన్‌కార్డులు, ఇండ్లులేని వారిని గుర్తించి ఇండ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి, పెద్దఅంబర్‌పేట మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ చామ సంపూర్ణరెడ్డి, తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి, ఆర్‌ఐ నిజాముద్దీన్, మాజీ ఎంపీపీ రేఖామహేందర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ దాస్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, విద్యావిజయేందర్‌రెడ్డి, రాజేందర్‌ముదిరాజ్, జయశ్రీరాజు, అనుపమాసుప్రసేనారెడ్డి, కోటేశ్వర్‌రావు, మంగమ్మ, గుంతపల్లి మాజీ సర్పంచ్ వెంకటేష్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, చంద్రం గౌడ్, చెరుకు శివశంకర్‌గౌడ్, ధన్‌రాజ్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్, వెంకటేశ్‌గౌడ్, సంజీవరెడ్డి, ఎండీ గౌస్‌పాషా, భాస్కర్‌చారి, మారుతిప్రసాద్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పిస్తాం

తుర్కయాంజాల్ : మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యలు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు కాలనీల్లో పర్యటించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ హరిత, కౌన్సిలర్లు అయిలయ్య, కొత్త కుర్మ మంగమ్మ, రవీందర్‌రెడ్డి, ఉదయశ్రీ, హరితా, అనురాధా, మాధవి, శివలింగంగౌడ్, సునీల్, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, డీఈ సత్యనారాయణ, ఏఈ భిక్షపతి, నాయకులు భీంరెడ్డి, గోపాల్‌రెడ్డి, మధు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

ఏసీపీ రంగస్వామి

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 5: ప్రశాంత వాతావరణంలో గణేశ్ ఉత్సవాలను జరుపుకోవాలని గణేశ్ మండప నిర్వాహకులు, భక్తులకు షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి సూచించారు. షాద్‌నగర్ పట్టణంలోని ఓ గార్డెన్‌లో గురువారం పట్టణ సీఐ విజయ్‌కుమార్ అధ్వర్యంలో గణేశ్ ఉత్సవ కమిటీ, మండల నిర్వాహకులకు నిర్వహించిన శాంతి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మండప నిర్వాహకులు వారి పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకుని పోలీస్‌స్టేషన్‌లో అనుమతులు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, విశ్వాహిందూ పరిషత్ రాష్ట్ర నాయకుడు బండారి రమేశ్, బీజేపీ నాయకుడు అందె బాబయ్య, కాంగ్రెస్ నాయకుడు బాబార్‌ఖాన్, న్యాయవాదులు మహేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఎస్ఐలు, షాద్‌నగర్ ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ జగన్, కౌన్సిలర్ అంతయ్య, నాయకులు నాగిళ్ల గోపాల్‌గుప్తా, తిరుపతిరెడ్డి, రఘు, చెన్నయ్య, యాదగిరి, శంకర్, శేఖర్, శ్రీధర్‌వర్మ, వాసు, మధు పాల్గొన్నారు.

శాంతి సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ రంగస్వామి

బైక్ ఢీకొని వ్యక్తి మృతి

ఆదిబట్ల, సెప్టెంబర్ 5: బైక్ ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని రావిరాలలో జరిగింది. ఆదిబట్ల ఎస్ఐ వెంకటేశ్ వివరాల ప్రకారం.. ఆసీఫ్‌గర్‌కు చెందిన పి. సిద్దన్న (23). కొంగరకలాన్‌లో ఫాక్స్‌కాన్‌లో ఉద్యోగం చేసేవాడు. తన బైక్‌పై కొంగరకలాన్ వైపు వస్తుండగా ఎదురుగా హయత్‌నగర్ మండలం మునగనూర్‌కు చెందిన బొంతల రాంభాయ్ తన వాహనంతో సిద్దన్న వాహనాన్ని ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన అతడిని దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

విద్యార్థినులతో మాట్లాడుతున్న గురుకుల సంస్థ సెక్రటరీ వర్షిణి

షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్ 5 : కమ్మదనం బాలికల గురుకుల పాఠశాలను గురువారం గురుకుల సంస్థ కార్యదర్శి వర్షిణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో విద్యాబోధన, భోజనం, శుభ్రత తదితర అంశాలపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థినులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అదే విధంగా విద్యార్థులతో క్రీడలను ఆడి వారిలో క్రీడాస్ఫూర్తిని నింపారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యులత,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 5: గురువు దైవంతో సమానమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులను మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డితో కలిసి సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషిలోని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని అందించే వారు గురువులని, అలాంటి గురువులను అందరూ గౌరవించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అంతకుముందు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను విద్యార్థులు శ్రద్ధ వినాలన్నారు. ఇష్టంతో చదువుకుంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సూచించారు. అనంతరం తనకు చదువు చెప్పిన గురువుకు పాదాభివందనం చేశారు. అదే విధంగా ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ గార్డెన్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు వెంకట్రాంరెడ్డి, విశాల, నాయకులు కాశీనాథ్, శ్యామ్‌సుందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, హరినాథ్, కృష్ణారెడ్డి, బాల్‌రాజ్, చెన్నయ్య, రవికుమార్, జగదీశ్, తిరుపతిరెడ్డి, ముబారక్‌ఖాన్, బస్వం, ఇబ్రహీం, పురుషోత్తంరెడ్డి, జమ్మూత్‌ఖాన్, ఖదీర్, చంద్రశేఖర్, అశోక్, ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కళాశాల అభివృద్ధికి కృషి

షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఉపాధ్యాయ ఉదినోత్సవం సందర్భంగా కళాశాలలో ఆవరణంలో గురువారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కళాశాలను అత్యాధునికంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని భవిష్యత్ ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. అంతకుముందు పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కళాశాల అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, పలువురు నాయకులు సుమారు రూ. 25లక్షల విరాళాలను ప్రకటించారు.

కడ్తాల్ (తలకొండపల్లి) : తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందాన్ని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు ముజీబుర్ రెహ్మాన్, మాజీ ఎంపీటీసీ అంబాజీ, నాయకులు నరేందర్ గౌడ్, శేఖర్‌రెడ్డి, విజయ్‌కుమార్, హెచ్ఎం నసీమా సుల్తానా, ఉపాధ్యాయులు కేశవులు, శేఖర్, వెంకట్రామిరెడ్డి, పరమేశ్, శ్రీదేవి, గీత, పెర్సీస్, శోభా, రేహమన్, ఆదర్శరావు, ఆసియా, ఎస్ఎంసీ చైర్మన్ శోభ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

కడ్తాల్ మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యాలయంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయురాలు జయమ్మ, బాలమణి, ఇసూబా, రాధ, శారద, సుజాత, కాంత, లావణ్య, ప్రియాంక, శ్రావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

మొయినాబాద్ : మండల పరిధిలోని తోలుకట్టా గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో గురువారం ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి చేవెళ్ల గురుకుల బాలికల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ మాలతీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థినులు పాఠశాల, కళాశాలలోని ఉపాధ్యాయులు, అధ్యాపకులను ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

మంచాల : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఉన్న హరిజన వాడలోని ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయురాలు జగదీశ్వరిని పాఠశాల చిన్నారులు సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు కంబలపల్లి చాణిక్య, హర్షిత్ ఉన్నారు.

ఇబ్రహీంపట్నం : మాజీ రాష్ట్రపతి దివంగత సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకోవాలని గురునానక్ విద్యాసంస్థల వైస్‌చైర్మన్ గగన్‌దీప్‌సింగ్ కోహ్లీ అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి గురువులను గుర్తుంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉత్తమ అధ్యాపకులు, విద్యార్థులను అభినందించారు.

బీసీల రిజర్వేషన్లు పెంచాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీసీ ఐక్యవేదిక సభ్యులు

షాబాద్, సెప్టెంబర్ 5: బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 23శాతం ఉన్న రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలని బీసీ ఐక్యవేదిక సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 23శాతం ఉన్న రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలన్నారు. బీసీలంతా పార్టీలకతీతంగా ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. శుక్రవారం ఉదయం 11గంటలకు షాబాద్ మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్‌లో నిర్వహించే బీసీ ఐక్యవేదిక సదస్సుకు బీసీలంతా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో బీసీ ఐక్యవేదిక సభ్యులు కృష్ణయాదవ్, వెంకటయ్య, నానాజిపురం లింగం, నర్సింహులు, నారాయణ, మాసయ్య, జనార్దన్, మల్లేశ్ పాల్గొన్నారు.

మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించాలి

డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా

మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా

కడ్తాల్, సెప్టెంబర్ 5 : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడి విగ్రహాలను ప్రతిష్ఠించాలని డీసీసీబీ డైరెక్టర్, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా సూచించారు. గురువారం మండల కేంద్రంలో గంప లక్ష్మయ్య చారిటబుల్ ఆధ్వర్యంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ జంగయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు గంప శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు వాసుదేవులు, మండల కార్యదర్శి రామకృష్ణ, కోశాధికారి వీరేంద్ర, రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు వీరయ్య, మాజీ ఉప సర్పంచ్‌లు రామకృష్ణ, పాండు, వినోద్, శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లాయక్‌అలీ పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేత

అంధుల ఆశ్రమానికి నిత్యావసరాలు అందజేస్తున్న సోషనల్ వర్కర్ శ్రీదేవి

ఇబ్రహీంపట్నంరూరల్, సెప్టెంబర్ 5 : అంధుల ఆశ్రమానికి సోషల్ వర్కర్ శ్రీదేవి నిత్యావసర సరుకులు అందించటం అభినందనీయమని స్ఫూర్తి జ్యోతి ఫౌండేషన్ అధ్యక్షుడు వందనం రాజు అన్నారు. గురువారం స్ఫూర్తిజ్యోతి ఫౌండేషన్ అడ్వైజర్‌గా శ్రీదేవిని నియమించిన సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆశ్రమానికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరాటే కల్యాణి హాజరయ్యారు. కార్యక్రమంలో అంధ విద్యార్థులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కుటుంబ నిర్ధారణ సర్వేకు సహకరించాలి

కడ్తాల్: రైతుల నుంచి వివరాలు సేకరిస్తున్న ఏవో శ్రీలత

కడ్తాల్, సెప్టెంబర్ 5: మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు చేపట్టిన కుటుంబ నిర్ధారణ సర్వేకు రైతులు సహకరించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీలత కోరారు. గురువారం మండల పరిధిలోని చల్లంపల్లి, కడ్తాల్ గ్రామాల్లో రుణమాఫీ అందని రైతులను వివరాలను అధికారులు సేకరించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతు కుటుంబ సభ్యుల ఫొటోలు, ఆధార్ కార్డు వివరాలను సేకరించి, ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రుణమాఫీకి అర్హులైన ప్రతి రైతు కుటుంబ సభ్యులను నిర్ధారణ చేసి వారికి రుణమాఫీ చేస్తామన్నారు. ఆధార్, బ్యాంక్ అకౌంట్‌లో పేరు వేర్వేరుగా ఉండి, రుణమాఫీ అందని రైతులు రుణం తీసుకున్న బ్యాంక్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రమేశ్, కేదార్‌సింగ్, అభినవ్ వందన రైతులు పాల్గొన్నారు.

ఆమనగల్లు : మండల పరిధిలోని సింగంపల్లి, చెన్నంపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం అధికారులు పర్యటించి రుణమాఫీ కాని రైతుల ఇంటింటి సర్వే చేపట్టి కుటుంబ సభ్యుల నిర్ధారణ చేసి వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో ఏఈవోలు ప్రభావతి, నిఖిత, భూదేవి రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు శుభాకాంక్షల వెల్లువ

అబ్దుల్లాపూర్‌మెట్ మండల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సుదర్శన్‌రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు దేవిడి విజయ్‌భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచులు అనంతుల శ్యామ్‌సుందర్‌రెడ్డి, రావుల గోపాల్‌గౌడ్, నాయకులు పాశం దామోదర్, బ్రహ్మానంద రెడ్డి, నాగభూషణం తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

- పెద్దఅంబర్‌పేట, సెప్టెంబర్ 5:

బుక్‌లెట్ ఆవిష్కరణ

పెద్దఅంబర్‌పేట, సెప్టెంబర్ 5: అబ్దుల్లాపూర్‌మెట్ మండల సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధి భూపోరాట కేంద్రం రావి నారాయణరెడ్డి ఫేజ్-3లో గురువారం వీర తెలంగాణ ప్రజాపోరాట చరిత్ర బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 7వ తేదీన రావి నారాయణరెడ్డి జయంతి రోజు నుంచి 17వ తేదీ వరకు వీర తెలంగాణ యోధులను స్మరించుకునేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు నడిపిన మహా ప్రజా పోరాటంగా ఇది చరిత్రలో నిలిచిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రవీంద్రాచారి, యాదిరెడ్డి, శేఖర్‌రెడ్డి, కౌన్సిలర్ లక్ష్మణ్, హరిసింగ్ నాయక్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో సైకిల్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

యాచారం, ఆగస్టు 28: మండల కేంద్రంలో గురువారం పోలీసులు ఏఎస్ఐ సక్రునాయక్ ఆధ్వర్యంలో సైకిల్ పెట్రోలింగ్ నిర్వహించారు. మహిళలు, విద్యార్థులతో మాట్లాడి పలు రకాల దోపిడీలు, దొంగతనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సక్రునాయక్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీల్లో నిర్వహించే అంగళ్లలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్నా 100కు డయల్ చేయాలని సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

పత్తి పంటను పరిశీలిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ అశోక్, ఏవో వాణిరెడ్డి

నందిగామ, సెప్టెంబర్ 5: ఇటీవల కురిసిన వర్షాలతో మండల వ్యాప్తంగా పత్తి ఇతర పంటలు దెబ్బతిన్నాయని, వారికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని చేగూరు పీఏసీఎస్ చైర్మన్ గోర్లపల్లి అశోక్ డిమాండ్ చేశారు. మండలంలోని చేగూరు, వెంకమ్మగూడ గ్రామాల్లో పీఏసీఎస్ చైర్మన్ అశోక్, వ్యవసాయ శాఖ అధికారి వాణిరెడ్డి, ఏఈవోలతో కలిసి పంటలను పరిశీలించి, రైతులకు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సమగ్రంగా వివరాలు సేకరించి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

మంచాల, సెప్టెంబర్ 5: మండల పరిధిలోని జాపాల గ్రామానికి చెందిన బకున రాచకొండకు రూ. 41వేలు, ఆకుల పెంటప్పకు రూ.13వేలు, లింగంపల్లి యాదమ్మకు రూ.30వేల సీఎం సహాయనిధి నుంచి మంజూరు కావడంతో ఆ చెక్కులను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేశ్ లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దశరథ, ఓరుగంటి లింగమయ్యగౌడ్, ఓరుగంటి మహేశ్‌గౌడ్, పరమేశ్, సురేశ్‌గౌడ్, ఐలయ్య పాల్గొన్నారు.

సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి

మొయినాబాద్, సెప్టెంబర్ 5: సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్నగౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఆవిష్కరణ కోసం గురువారం మొయినాబాద్ మండల కేంద్రంలో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అన్ని కులాలను ఏకం చేసి అన్యాయంపై పోరాటం చేశారని చెప్పారు. అన్యాయాన్ని అరికట్టేందుకు పాపన్నగౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో కల్లు గీత వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ల శ్రీశైలంగౌడ్, మాజీ ఎంపీటీసీ చిరాగ్ మోహన్‌గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహగౌడ్, గౌడ సంఘం ప్రధానకార్యదర్శి రామకృష్ణగౌడ్, ఉపాధ్యక్షుడు అశోక్‌గౌడ్, గౌడ సంఘం మండల అధ్యక్షుడు చిరాగ్ మహేశ్‌గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు

కడ్తాల్: ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న కడ్తాల్ మండలానికి చెందిన ఉపాధ్యాయులు

కడ్తాల్, సెప్టెంబర్ 5: మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఏడుగురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం కడ్తాల్ గ్రామంలోని బాలుర ఉన్నత పాఠశాల నుంచి హెచ్ఎం జంగయ్య, ఫిజిక్స్ టీచర్ రాధాకృష్ణారెడ్డి, పీడీ భీముడు, యూపీఎస్ స్కూల్ నుంచి మల్లయ్య, చరికొండ జడ్పీ పాఠశాల నుంచి ఇంగ్లీష్ టీచర్ విజయభారతి, ముద్విన్ జడ్పీ పాఠశాల నుంచి బయోలజికల్ టీచర్ రవీందర్‌రెడ్డి, రేఖ్యతండా పీఎస్ పాఠశాల నుంచి సుమ రంజితను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసింది. గురువారం హైదరాబాద్‌లోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్, జిల్లా కలెక్టర్ శశాంక, జడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, డీఈవో సుశీందర్‌రావు అవార్డులు అందజేసినట్లు ఉపాధ్యాయులు తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా పద్మ..

చేవెళ్లరూరల్ : డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్య